క్లుప్తంగా

ఆదర్శ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా విఠల్‌రెడ్డి



నూతన కార్యవర్గ సభ్యులు

నూతనకల్ : మండల కేంద్రంలోని ఆదర్శ రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా కొమిరెల్లి విఠల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఆదర్శ రెడ్డి సేవా సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిపారు. ఉపాధ్యక్షుడిగా సాబాది వాసుదేవరెడ్డి, కార్యదర్శిగా బద్దం లింగారెడ్డి, కోశాధికారిగా దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొల్లు జనార్దన్ రెడ్డి, యాస ఉప్పల్‌రెడ్డి, భూరెడ్డి మధుసూదన్ రెడ్డి, సాబాది మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గౌడ పురాణ పారాయణం



కుక్కడంలో గౌడ పురాణ పారాయణం నిర్వహిస్తున్న గ్రామస్తులు

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం గౌడ పురాణ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చామకూరి లింగయ్యగౌడ్, పెద్దగౌడ్ మద్దెల రామనర్సు, మద్దెల మల్లయ్య, జలగం అచ్చయ్యగౌడ్, మద్దెల భిక్షపతి, రాములు, మద్దెల కాశీం, మహంకాళి పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని పునరుద్ధరించాలి

అర్వపల్లి : జిల్లాకు ఎస్సారెస్పీ నీటిని అధికారులు వెంటనే పునరుద్ధరించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. యాసంగి సీజన్‌కుగాను వారబంధి విధానంలో ఈ నెల 7వరకు గోదావరి జలాలు రావాల్సి ఉండగా వదిలిన మూడు రోజులకే ఆపడం తగదంటున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే నీటిని విడుదల చేసి షెడ్యూల్ ప్రకారం ఇవ్వాలని కోరుతున్నారు.

గోదాదేవికి ప్రత్యేక పూజలు



రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రామాచార్యులు మాట్లాడారు. రామాలయంలో సోమవారం నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న కూడార్లై ఉత్సవాలు, 14న గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించబతుందన్నారు.

దండుమైసమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ



ఆలయంలో రద్దీగా ఉన్న భక్తులు

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండు మైసమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడఅర్బన్ : ధనుర్మాసాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాఘవాచార్యులు ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మధుసూదన్‌రావు, గంధం పాండు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేమూరికి సన్మానం

కోదాడఅర్బన్ : డాక్టరేట్ పొందిన సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణను ఆదివారం కోదాడలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ షేక్ రహీం ఘనంగా సత్కరించారు. మునగాల మండల పరిధిలోని నర్సింహాపురానికి చెందిన వేమూరి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని రహీం పేర్కొన్నారు. కార్యక్రమంలో గోలి జగదీశ్, నలమాద హరీశ్, నరేష్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ కడుపుతోనే చదువులు

- ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- అల్పాహారం లేక నీరసం చెందుతున్న విద్యార్థులు
- దాతల చేయూత కోసం ఎదురుచూపు



పెన్‌పహాడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

పెన్‌పహాడ్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాశాఖ వందరోజుల ప్రణాళిక చేపట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 12నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా సమయానికి అల్పాహారం అందకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు గతంలో అల్పాహారం అందించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడంలేదు. దీంతో చిన్నారులు ఆర్థాకలితో అలమటిస్తున్నారు.

అల్పాహారం లేకపోవడంతో..

పదో తరగతి విద్యార్థులు రోజూ ఉదయం 8గంటలకు పాఠశాలలకు వెళ్తుండగా 8:30 నుంచి 9:30 గంటల వరకు, సాయంత్రం 4:45 నుంచి 5:45 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతివారం ఒక్కో సబ్జెక్టుపై విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతుల్లో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను రివిజన్ చేయడంతో పాటు విషయ సంబంధ సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధించేలా కృషి చేస్తున్నారు. కాగా విద్యార్థుల్లో చాలా మందికి అంత పొద్దున్నే అల్పాహారం తీసుకునే అవకాశం లేక ఖాళీ కడుపుతోనే హాజరవుతూ కొద్ది సేపటికే నీరసపడిపోతున్నారు. సరైన సమయంలో అల్పాహారం అందక తరగతి గదుల్లో చెప్పే విషయాలు అర్థం చేసుకోలేకపోతున్నారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం ఆకలి తీరుస్తున్నా సాయంత్రం 5:45గంటల వరకు అల్పాహారం లేకుండా ఉండలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు.

ప్రభుత్వమా.. దాతలా..?

గతేడాది పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అధికారులు కొంత నిధులు అందించారు. దాతలు సైతం సహకరించడంతో విద్యార్థుల ఆకలి తీరింది. కానీ ఈ ఏడాది డిసెంబర్ గడిచినా అల్పాహారం విషయంలో స్పందన కొరవడింది. ఫలితంగా ఆకలితో విద్యార్థుల చదువులు అంతంతమాత్రంగానే సాగుతున్నాయని తెలుస్తోంది.

అల్పాహారం అందించాలి



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో అల్పాహారం అందించాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు ఉండటం వల్ల ఆకలేస్తుంది. అధికారులు స్పందించి అల్పాహారం అందిస్తే మరింత శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధిస్తాం.

– నందిని, 10వ తరగతి విద్యార్థిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెన్‌పహాడ్

ప్రత్యేక తరగతులతో నీరసం



ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్‌లో కూర్చున్నప్పుడు నీరసంగా ఉంటుంది. మధ్యాహ్నం ఒక్క పూట అన్నం తిన్నాక సాయంత్రం స్టడీ అవర్స్‌లో ఆకలేస్తుంది. దీంతో చదువుపై శ్రద్ధ పెట్టలేకపోతున్నాం. దాతలు, ప్రభుత్వం స్పందించి మాకు అల్పాహారం, స్నాక్స్ అందిస్తే బాగుంటుంది.

– వినయ్, పదో తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెన్‌పహాడ్

దాతలు ముందుకు రావాలి



పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు మధ్యాహ్నం ఒక్కపూట అన్నంతోనే ఉండాల్సి వస్తుంది. ప్రత్యేక తరగతుల సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు దాతలు ముందుకు రావాలి.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

అమరుల త్యాగాలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నూతనకల్ : పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ అమరులైన వీరుల త్యాగాలు మరువలేనివని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పెద్దింటి కొండల్‌రెడ్డి, తొట్ల ఉప్పలయ్య స్మారక స్థూపాల వద్ద జెండాను ఆవిష్కరించారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ శ్రీనివాస్, సామ వెంకట్‌రెడ్డి, కూసు సైదులు, సామ సురేందర్‌రెడ్డి, బాలగాని సోమయ్య, తొట్ల లింగయ్య, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, ముండ్ల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మండల కేంద్రానికి చెందిన చేను లత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా స్థానిక బీసీ కాలనీకి చెందిన యువకులు ఆదివారం మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, వెంకటేష్, ఉమేష్, రాజు, సాయి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మానసిక దివ్యాంగులను ఆదుకోవాలి

నాగారం : అనాథాశ్రమాలో మానసిక దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బొజ్జ సైదులు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఫణిగిరి మదర్‌థెరిస్సా అనాథాశ్రమాన్ని సందర్శించి మాట్లాడారు. అనాథాశ్రమంలో మౌలిక వసతులు లేక మానసిక వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేపాక వెంకన్న, పరిమళ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు

కోదాడఅర్బన్ : వైకుంఠ ఏకాదశికి వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. సోమవారం ముక్కోటి ఏకాదశి కావడంతో కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో ఉత్తర ద్వార ముఖంగా ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీకోదండరామాలయంలో ఉన్న వేంకటేశ్వర, రామాలయాల్లో ముక్కోటికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

బైరి నరేష్ దిష్టిబొమ్మ దహనం



పెన్‌పహాడ్ : గాజులమల్కాపురంలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న గ్రామస్తులు

పెన్‌పహాడ్ : హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని గాజుమల్కాపురం గ్రామంలో గ్రామస్తులు ఆదివారం బైరి నరేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పందిరి సుధాకర్‌రెడ్డి, నర్మోజు శ్రీను, దూదిపాల నగేష్, అడిదెల భిక్షమ్మరెడ్డి, వరకాల అంజయ్య, బచ్చలకూరి సైదులు, గొబ్బి వెంకన్న, నారాయణరెడ్డి, బెల్లంకొండ అంజయ్య, వట్టికూటి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.


మాలధారుల నిరసన

అర్వపల్లి : అయ్యప్పస్వామి జన్మ వృత్తాంతం గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ అర్వపల్లిలో ఆదివారం అయ్యప్ప మాలధారులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెర్రిపోతుల లక్ష్మణ్‌గౌడ్, దండ భద్రారెడ్డి, గజ్జి శంకర్, మాలధారులు దుబ్బాక ఎల్లంరాజు, నాగరాజు, సోమయ్య, రంజిత్, మహేష్, సైదులు, చిరంజీవి పాల్గొన్నారు.

తగ్గిన సన్నాల సాగు.. పెరిగిన డిమాండ్

- మార్కెట్‌లో సన్నరకం ధాన్యానికి మంచి ధర
- క్వింటాకు గరిష్టంగా రూ.2454

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం భారీగా వచ్చింది. అక్టోబర్ 1 నుంచి మార్కెట్‌కు ధాన్యం రాక ప్రారంభమైంది. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం 70,687 క్వింటాలు (1,10,000 బస్తాలు), దొడ్డు రకం ధాన్యం 2,21,174 క్వింటాలు (3,45,000 బస్తాలు) వచ్చింది. గత ఏడాది సన్న ధాన్యాన్ని అధికంగా సాగు చేసిన రైతులు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడం, గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టాలు వచ్చాయి. గత ఏడాది మార్కెట్‌కు 1,30,000క్వింటాల సన్నరకం ధాన్యం వచ్చింది. దీంతో రైతులు ఈసారి సన్నధాన్యం సాగును తగ్గించారు. ఇప్పటివరకు కేవలం 70,687 క్వింటాల ధాన్యం మాత్రమే మార్కెట్‌కు వచ్చింది. గతేడాది దొడ్డురకం 1,50,000 క్వింటల ధాన్యం రాగా ఈసారి 2,21,174 క్వింటాల ధాన్యం వచ్చింది.



తిరుమలగిరి మార్కెట్‌లో ధాన్యం రాసులు

ఆశించిన స్థాయిలో..

ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2060 ఉండగా సన్న ధాన్యానికి వ్యవసాయ మార్కెట్‌లో మద్దతు ధరకు మించి ధర పలుకుతోంది. సన్న రకాలైన సాంబమసూరికి గరిష్టంగా క్వింటాల్‌కు రూ.2300, ఆర్‌ఎన్‌ఆర్ రకానికి గరిష్టంగా క్వింటాల్‌కు రూ.2454 ధరలు పలికాయి. ఈ సారి సన్నధాన్యం సాగు చేసిన రైతులకు ఆశించిన స్థాయిలో ధరలు ఉన్నాయి.

మంచి ధర వచ్చింది



వ్యవసాయ మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకొని తీసుకొచ్చాను. సాంబమసూరి క్వింటాల్‌కు రూ.2289 ధర పలికింది. గత ఏడాది కంటే ఈ సారి ధరలు మంచిగానే ఉన్నాయి.

- బందెల వెంకటయ్య, కాసర్లపహాడ్

దొడ్డురకం ధాన్యం అధికం



ఈసారి వ్యవసాయ మార్కెట్‌కు గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 4,55,000ల బస్తాల ధాన్యం వచ్చింది. ఈ ఏడాది రైతులు దొడ్డు రకం ధాన్యాన్ని అధికంగా సాగు చేశారు. మార్కెట్‌లో సన్న, దొడ్డు ధాన్యాలకు మంచి ధరలే వచ్చాయి.

- కొమ్మినేని స్రవంతి, మార్కెట్ చైర్‌పర్సన్, తిరుమలగిరి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



సూర్యాపేట : మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



తిరుమలగిరి : నల్లగొండలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం, తదితరులు



సూర్యాపేటలోని 60 ఫీట్ల రోడ్డులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సూర్యాపేట : భారీ కేక్ కట్ చేస్తున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కేక్‌లు కట్ చేశారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డులో జరిగిన వేడుకలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్ గండూరి పావని, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు పద్మవెంకన్ననాయక్, వెంకట్‌రెడ్డి, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : ప్రజలు సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు శెనగాని రాంబాబుగౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద మైనార్టీ నాయకుడు సాజిద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్, సతీష్, వెంకటేష్, సందీప్, వీరన్న, చోటు, జావీద్, రఫీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణకు ఆదివారం మున్సిపల్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్‌లు ఎండీ.గౌసుద్దీన్, ఎస్‌ఎస్‌ఆర్ ప్రసాద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : నూతన సంవత్సర వేడుకలను తిరుమలగిరి మున్సిపాలిటీలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నల్లగొండలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఆ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెం గ్రామంలోని డబ్ల్యూ ఎంతఃక చర్చిలో పాస్టర్ జాన్‌మార్క్, అధ్యక్షతన ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య పాల్గొని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీపుద్దీన్, పాస్టర్ సిమోన్, మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి నాగరాజు, ఆదిమళ్ల సందీప్, పేర్ల గణేష్, ఖమ్మంపాటి మహేష్, మేతరి సోమయ్య, ఒగ్గు కిరణ్, మొండికత్తి లింగయ్య, ఏపూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అర్వపల్లిలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆదివారం కేక్ కట్‌చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రామానుజాచార్యులు, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, పి.ప్రభు, రవీందర్ నాయక్, రాము, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు కేక్ తినిపిస్తున్న జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్



తిరుమలగిరిలో..



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో..



నాగారం : పసునూర్‌లో..



తుంగతుర్తిలో..



మద్దిరాల : కుక్కడంలో..



నాగారంలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

మారోజు వీరన్నకు ఘన నివాళి



తిరుమలగిరిలో మారోజు వీరన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : వర్గ కుల పోరాట సిద్ధాంతకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ మారోజు వీరన్న 61వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కందుకూరి సోమయ్య, రాంప్రభు, ఎండీ.రఫీ, కందుకూరి శ్రీను, యాదగిరి, ఎండీ.అబ్బాస్, మల్లయ్య, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలి

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు, కవనెంట్ చర్చి పాస్టర్ ఇరుగు సంసోన్ అన్నారు. ఆదివారం అడివెంల క్రాస్‌రోడ్‌లోని కవనెంట్ చర్చిలో 50మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అలాగే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానం జరిపారు. కార్యక్రమంలో తేనె సైదులు, మహేష్, ఎస్.భిక్షమయ్య, సంగీత, నాగమణి, అజయ్‌పాల్, స్థానిక సంఘపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అడివెంల చర్చిలో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ సంసోన్

కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

నడిగూడెం : నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు ఆదివారం విరాళాలు ప్రకటించారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు, లక్ష్మి కుటుంబ సభ్యులు రూ.2లక్షలు, కొండా వెంకటసత్యనారాయణ గుప్త, పద్మావతి దంపతులు, పరమేశ్వర్ శ్రీలక్ష్మి దంపతులు రూ.లక్ష, హైదరాబాద్‌కు చెందిన నూనె వెంకటేశ్వర్లు రూ.50 వేలు, కొండా దుర్గారావు రూ.15 వేలు, యర్ర సైదయ్య గుప్త రూ.10 వేలు విరాళాలు ప్రకటించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ భౌరిశెట్టి వెంకటరత్నం ఆదివారం తెలిపారు.

ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి

కోదాడ : రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మునగాల మండలం విజయరాఘవాపురానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సుంకర అజయ్ కుమార్, సోమపంగు లక్ష్మయ్య, కొత్తపల్లి మల్సూర్, ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు, నరేష్, కుసుమకుమారి, హరికృష్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

కోదాడఅర్బన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ కవితారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, నాగేశ్వరరావు, మధు, పద్మజ, కోట మధు, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామ్మూర్తి, చంటి తదితరులు ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మోతె : జిల్లా కేంద్రంలో ఈ నెల 8న నిర్వహించనున్న టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర స్థాయి డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతి సభ్యుడు హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోతరాజు రమేష్‌బాబు కోరారు. ఈమేరకు ఆదివారం మామిళ్లగూడెం సబ్‌స్టేషన్‌లో కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మోతె మండల సెక్షన్ లీడర్‌గా ఎస్‌కే. సైదా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, హుజూర్‌నగర్ డివిజన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, కోదాడ సబ్‌డివిజన్ లీడర్ సతీష్‌రెడ్డి, ట్రెజరర్ శేఖర్ రెడ్డి, కాసాని శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, లైన్‌మెన్ రాఘవాచారి, సుధాకర్ పాల్గొన్నారు.

దాతకు ఘన సన్మానం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీసాయి బాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి సికింద్రాబాద్‌కు చెందిన యర్రా సైదయ్య గుప్త, అరుణకుమారి దంపతులు ఆదివారం రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్: హుజూర్‌నగర్‌రోడ్‌లోగల అయ్యప్ప సన్నిధానంలో ఆదివారం బోడ నాగేశ్వరావు కృష్ణకుమారి, బాలేబోయిన వీరయ్య వీరకుమారి దంపతులతో పాటు వినాయకతేజ, శ్రీకావ్య, వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అన్నదానం చేస్తున్న దాతలు